
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf



Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

# శరణార్థి పుస్తక సమీక్ష

డా॥ఆర్.కుసుమ కుమారి,
తెలుగు అధ్యాపకురాలు (HOD),
డా॥వి.యస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ & పి.జి. కళాశాల
విశాఖపట్నం,

**ఉపోద్ఘాతం:-**

**శరణార్థి:** పంతొమ్మిది వందల ఎనభైలో రాయబడింది. అదే సంవత్సరం యువ మాసపత్రికలో ప్రచురించబడింది. ఆ తరువాత 1982లో రాజమండ్రి వారి ప్రచురణ కథాగౌతమి, సాహితీ వేదికలో పునర్ముద్రణ పొందింది. 1990లో చినవీరభద్రుడి గారి కథలకు సంబంధించిన 'ప్రశ్నభూమి' కథా సంపుటంలో మళ్ళీ ప్రచురించబడింది. తరువాత 2023 మార్చిలో ఎమెస్కోవారు ప్రచురించిన 'వాడ్రేవు చినవీరభద్రుడి కథలు' సంపుటంలో ఓ కథానికగా చోటు సంపాదించుకుంది.

**కథా సంగ్రహం:**

కథానికలో ముఖ్య పాత్రలు రెండు. ఒకటి పురుష పాత్ర కాగా రెండోది స్త్రీ పాత్ర. స్త్రీ పాత్ర పేరు సముద్రం. పురుషపాత్రకు పేరు లేదు. పురుష పాత్ర స్వగ్రామం విశాఖపట్టణానికి సమీపంలోనున్న ఓ గ్రామం. తండ్రి వ్యవసాయం చేస్తుంటాడు. తనను తండ్రి బడిలో చేర్పించే సమయంలో ఓ మాష్టారు పురుష పాత్ర వయసే గల తన కూతురు సముద్రాన్ని అదే బడిలో చేర్పిస్తాడు. మాష్టారు స్వగ్రామం భీమిలి అదే భీమునిపట్నం. పురుషపాత్ర, సముద్రంలు కలిసే కొన్ని తరగతులు చదువుకొంటారు. ఇద్దరూ ఎనిమిదో తరగతిలో ప్రవేశించినప్పుడు సముద్రం చదువు మధ్యలో ఆపేస్తుంది. పురుష పాత్ర మాత్రం ఆ గ్రామంలోనే బి.ఏ వరకు చదువుకొంటాడు. అప్పుడప్పుడూ సముద్రాన్ని కలుస్తుంటాడు. ఇద్దరూ బాల్యం నుంచి అన్యోన్యంగా తిరుగుతుండడం, ఆటలాడుతుండడం వల్లనేమో సముద్రం పురుషపాత్రని ప్రేమిస్తుంటుంది. కానీ తన ప్రేమను ఎప్పుడూ అతని దగ్గర వ్యక్తం చేయలేదు. పురుషపాత్రకు మాత్రం సముద్రం అంటే ఇంటర్మీడియట్ పూర్తయ్యేవరకు ఆ యువతిమీద భక్తి గౌరవాలు తప్ప ప్రేమ వుండేది కాదు. అయితే డిగ్రీ చదివే సమయంలో మాత్రం సముద్రాన్ని వివాహం చేసుకుంటే బాగుంటుంది కదా! అని అనుకుంటాడు. ఈ విషయంలో తండ్రి అభిప్రాయమేంటో, మాష్టారు (అంటే సముద్రం తండ్రి) అభిప్రాయం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

ఎలా ఉంటుందో అని ఆలోచించి ఆ నిర్ణయం విరమించుకుంటాడు. తను బి.ఎ రెండో సంవత్సరం చదువుతున్న కాలంలో గ్రామంలో ఏదో గొడవలు వచ్చి మాస్టారు బదిలీమీద కృష్ణా జిల్లాకు వెళ్ళిపోతారు. దాంతో సముద్రంతో సంబంధం పూర్తిగా తెగిపోతుంది.

పురుషపాత్ర బి.ఎ. ముగించుకొని విజయవాడలో మంచి ఉద్యోగంలో స్థిరపడతాడు. విజయవాడలోనే ఓ ప్రభుత్వ శాఖకు ఆఫీసర్, వివాహం చేసుకొని భార్యాబిడ్డలతో కుటుంబ జీవనాన్ని అనుభవిస్తుంటాడు. సముద్రానికి ఆవిడ తండ్రి దగ్గరి బంధువుతో వివాహం జరిపిస్తాడు. సముద్రాన్ని చేసుకొన్న బంధువు ఓ చిరుద్యోగి. మొదట్లో బాగానే ఉన్నాడు. రాను రాను స్నేహాల మూలంగా తాగుడుకు బానిసయ్యాడు. అల్లుడ్ని దారికి ఎలా తీసుకొని రావాలా అని మదనపడుతూ సముద్రం తండ్రి మరణిస్తాడు. దాంతో సముద్రం భర్తకు స్వేచ్ఛ ఎక్కువవుతుంది. తాగుడుకు తోడు జూదం, వ్యభిచారాలకు కూడా అలవాటుపడతాడు. దాంతో ఇంట్లో జరుగుబాటు కష్టమవుతుంది. అయినా సముద్రం భర్తని ఇదేమిటని ప్రశ్నించదు. భార్యపరంగా ఓ సహోద్యోగితో గొడవపడుతున్న సమయంలో వ్యసనాల మూలంగా గుండె దెబ్బతిని ఉండడం వల్ల గొడవ మధ్యలోనే భర్త కుప్పకూలి మరణిస్తాడు. సముద్రం ఒంటరిదవుతుంది. అతికష్టం మీద ఎలిమెంటరీ టీచర్ ఉద్యోగం సంపాదించుకొని, స్వేచ్ఛగా బతుకుతుంటుంది. ఇలా ఉండగా ఓరోజు ముఖ్యపాత్ర అనుకోకుండా సముద్రాన్ని శరణార్థి రూపంలో వచ్చి కలుసుకొంటాడు. చిన్ననాటి ఊసులు చెప్పుకొని ఒకరి వృత్తాంతాలు ఒకరు తెలుసుకొని ఆనందించడంతో కథానిక ముగుస్తుంది.

**కథానికా సమీక్ష:**

కథానికా రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు 'నూనూగు మీసాల నూత్న యవ్వన సమయంలో (ఆయన పదహారో ఏట)' ఈ కథానిక రాశారు. కథానిక మాత్రం నూత్న యవ్వనఛాయలు ఏ మాత్రం కనిపించకపోగా పరిణతి చెందిన స్త్రీ హృదయాన్ని ఆవిష్కరించడం కనిపిస్తుంది. ముఖ్యపాత్రలు రెండూ అంటే సముద్రం, ఆ యువతి సహోధ్యాయుడూ మరియూ చిన్ననాటి స్నేహితుడూ కొంతకాలం సహోధ్యాయులుగా ఉంటారు. సముద్రం ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడు చదువు మానేసినా ఇద్దరి మధ్యా స్నేహం మాత్రం కొనసాగుతూనే ఉంటుంది. ముఖ్య పాత్ర ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో ముఖ్య పాత్ర అప్పుడప్పుడూ రాసిన కవిత్వాన్ని సముద్రానికి వినిపిస్తుండడం, చలం రచనల గురించి ఇద్దరూ సముద్రం వాళ్ళ ఇంటి దగ్గర చర్చలు చేసుకొంటుండం వల్ల ఇద్దరి మధ్య స్నేహం బాగా బలపడుతుంది. సముద్రం ముఖ్య పాత్రని ప్రేమించడం మొదలుపెడుతుంది. కానీ ముఖ్య పాత్ర మాత్రం సముద్రం ప్రేమను


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

గుర్తించలేకపోతాడు. తనూ సముద్రాన్ని ప్రేమిస్తుంటాడు. కానీ ఆ విషయం బయటపెట్టలేకపోతాడు. కారణం అతని మనసులోని దుర్భలత్వం. చదువుకొనే రోజుల్లో చదువే ముఖ్యమని నమ్మినవాడు కాబట్టి. అలాంటి ఆలోచన చదువు అయిపోయినంత వరకూ అతని మనసును ఆక్రమించింది. అదే ఉద్యోగం చేసే సమయంలో డబ్బే ముఖ్యమని భావించి కష్టపడి ఉద్యోగం చేసుకొంటూ పదోన్నతులమీద పదోన్నతులు పొంది ఓ ప్రభుత్వ శాఖలో ఉన్నత ఉద్యోగి అవుతాడు. పెళ్ళి అయిన తరువాత సంపాదనే ముఖ్యమని భావించి పిల్లల్ని కంటాడు. చదువు, సంపాదన, సంతానం ఇలా ఒకదాని తరువాత ఒకటి చేరి జీవితంలో ఏదో పోగొట్టుకొన్నానని గ్రహిస్తాడు. అలాగే కాలం కన్నా ముందు ప్రయాణించాలని చేస్తున్న ప్రయత్నంలో సఫలమైనా ఈ వేగవంతమైన జీవితం ఆర్ధ్రత లేని అనుభవాన్ని మిగిలించిందని గ్రహించుకుంటాడు. ముఖ్య పాత్ర సముద్రాన్ని ప్రేమించలేకపోవడానికి పైన పేర్కొన్న కారణాలు కొన్నైతే అతని మనసులో దుర్భలత్వం చోటు చేసుకొని ఉండడం వల్ల తను చదువుకొనే సమయంలో సముద్రం దగ్గర నేనెప్పుడూ చిన్నవాణ్ణే. అంతే కాదు బతకడంలో కూడా తను ఓ అసమర్థుణ్ణి అనుకొంటుండేవాడు. దానివల్ల తన మనసులో సముద్రం పట్ల ప్రేమ పెరగవలసింది పోయి, సముద్రం పట్ల భయమూ, అసూయ పెరుగుతుంటాయి. అందువల్ల సముద్రం ప్రేమను తను గుర్తించినా, వాళ్ళ ప్రేమని సముద్రం తండ్రి మాష్టారు అనుమతి ఆదరిస్తారన్న సూచనలు కనిపించినా సముద్రం దగ్గర ప్రేమను వ్యక్తం చెయ్యలేకపోతాడు. తీరా వ్యక్తం చేసే అవకాశం వచ్చేసరికి తన జీవితానికి ఉన్న పరిధుల చట్రంలో ఉండిపోవలసి వస్తుంది.

సముద్రం గురించి, ఆ యువతి మనస్తత్వం, జీవించిన విధానం గురించి పరిశీలిస్తే సముద్రం వయస్సు రీత్యా పెద్దదవుతున్న దశలో తండ్రి నుండీ, వివాహమైన తరువాత భర్త నుండీ, అనంతరం ఒంటరి జీవితాన్ననుభవించడంలో అవసరమైన రీతిలో స్వేచ్ఛను అనుభవించిందని తన మాటలే తెలియజేస్తున్నాయి. ముఖ్య పాత్రతో 'నా జీవితం చిన్నప్పుడు మామూలు నేల, అక్కడ నా భర్త చనిపోయి స్మశానం చేశాడు. కానీ నేల మాత్రం స్వతంత్రంగానే ఉంటూ వచ్చిందని చాలా కాలం తరువాత ఇద్దరూ కలిసిన సమయంలో చెప్పడాన్ని బట్టి తన జీవితాన్ని నేలతో అంటే భూమితో పోల్చుకోవడం కనిపిస్తుంది. ఇంకా ఇలా అంటుంది. 'నా జీవితంలో స్వతంత్రం ఎప్పుడూ ఉంది. నా భర్త కూడా నాకు ఎవ్వరూ ఇవ్వలేనంత స్వతంత్రం ఇచ్చాడు' అని చెప్పడాన్ని బట్టి గ్రహించవచ్చు. సముద్రం తన జీవితాన్ని నేలతో పోల్చుకోవడంలో నేలకు భరించేతనం తనలో కూడా ఉందని ఆవిడ అనుభవించిన వైవాహిక జీవితాన్ని బట్టి చెప్పవచ్చు. అదెలాగంటే తనను తండ్రి దగ్గరి బంధువుల సంబంధానికిచ్చి వివాహం చేస్తాడు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

అతను మొదట్లో బాగానే ఉంటాడు. రాను రాను స్నేహితుల పరిచయం అతన్ని అన్ని విధాల వ్యసనాలకు గురిచేస్తుంది. ఫలితంగా ఇంట్లో జరుగుబాటు క్రమం తప్పుతుంది. ఎక్కడో పేకాట ఆడుతూనే సరిగ్గా ఇంటిముఖం చూసేవాడు కాదు. దాంతో ఇంట్లో జరుగుబాటు లేక సముద్రం చాలా రోజులు ఒంటరిగా, కొన్ని రోజులు పస్తులతో గడుపుతున్నా భర్తని ఇదేమీ అని ప్రశ్నించేది కాదు, సరి కదా భర్తని మంచిమార్గంలో పెట్టాలన్న ఆలోచన కూడా మనసులో చోటిచ్చేది కాదు. భర్త వ్యసనాలు, ఇంటి పరిస్థితి చూచి బాధపడకుండా బట్టలు కుట్టి, విస్తరాకులు కుట్టి, వచ్చిన డబ్బుతో ఎనిమిదో తరగతిలో ఆపేసిన చదువును ఇంటర్మీడియట్ వరకూ ప్రైవేట్‌గానే కొనసాగించింది. తన మనసులో తండ్రి ఓ మహానుభావుడే, కాని దుర్బలుడిగా భావించుకొని భర్త మరణించినా చాలాకాలం బొట్టు చెరపకుండా జీవించింది. భర్త వ్యసనపరుడైనా బతికున్న కాలంలో తన జీవితం గురించి పట్టించుకోని వాడిగా కనిపించినా భర్త యొక్క ప్రేమ అతని మరణానంతరం గ్రహించింది. అదెలాగంటే భర్త మరణానంతరం ఓ రోజు ఇంట్లో పెట్టెలన్నీ సర్దుతుంటే ఓ పెట్టెలో భర్త అరుదుగా వేసుకొనే కోటు కనిపిస్తుంది. దాని జేబులో ఓ వెయ్యి రూపాయలూ, దాంతోపాటు ఓ లెటర్ కనిపిస్తాయి. ఆ లెటర్‌లో సారాంశం తన వ్యసనాల వల్ల తన మరణాంతరం భార్య జీవితం దెబ్బ తినకూడదన్నది, అందుకోసం ఆ డబ్బు స్వీకరించమని ఓ నోట్ రాసి ఉంటాడు. అప్పుడు భర్త మంచితనాన్ని మరోసారి జ్ఞాపకం చేసుకొని మొదటిసారిగా బొట్టు చెరిపేసుకుంటుంది. తరువాత వెయ్యి రూపాయల్లో కొంత ఖర్చుపెట్టి ఎలిమెంటరీ స్కూల్ టీచర్ ఉద్యోగం సంపాదించుకొని జీవితాన్ని ఓ క్రమంలో పెట్టుకుంది. నివసించేది పల్లెటూరే అయినా ఉండేది మట్టితో తయారు చేసిన మిద్దెటిల్లే అయినా ఇంటినీ, ఇంటి పరిసరాల్నీ అందమైన మొక్కలు పెంచుతూ ఆనందంగా జీవించడం మొదలుపెడుతుంది.

కథానికా రచయిత ఈ కథానికలో కథాకథనంలో ముఖ్య పాత్రలిద్దరి పుట్టుపూర్వోత్తరాల్ని పరిచయం చేసినా కథా ప్రారంభం మాత్రం పరిణతి చెందిన రెండు పాత్రల్ని ఒకరినొకరు పరిచయమైన తీరు చాలా 'సినిమాటిక్'గా ఉందని చెప్పవచ్చు. విజయవాడలో ఆఫీసర్ ఉద్యోగం చేస్తున్న ముఖ్యపాత్ర ఉద్యోగ విధుల్లో భాగంగా ఓరోజు విశాఖపట్నం వస్తాడు. బస్సులో తిరుగు ప్రయాణం చేస్తుంటాడు. మార్గ మధ్యలో బస్ ఓ గ్రామానికి దగ్గరలో చెడిపోవడం, దాన్ని బాగుచేయడానికి సమయం పడుతుండడం ముఖ్య పాత్ర బస్ దిగి గ్రామం చూద్దామని బయలుదేరాడు. ఇంతలో వర్షం రావడంతో గ్రామ పొలిమేరల్లో పరిసరాలు అందంగా కనిపించే ఓ ఇంటికి శరణార్థిలా వెళ్తాడు. ఆ ఇంట్లో ఉండేది సముద్రమే అయినా ఒకరినొకరు చూసుకొన్న వెంటనే పోల్చుకోలేకపోతారు. కారణం అది సాయంం సమయం దాటి కొంచెం చీకటి పడడం

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

వల్ల. ముఖ్యపాత్ర ఎవరో తెలియకపోయినా సముద్రం అతని పరిస్థితి చూచి శరణార్థి అని గ్రహించి లోనికి ఆహ్వానించి, కూర్చోమని చెబుతుంది. కూర్చున్న తరువాత దీపపు కాంతిలో ముఖం చూసిన ముఖ్యపాత్ర తనను లోనికి ఆహ్వానించిన స్త్రీ తన జీవితంలో భాగం పంచుకోవలసిన సముద్రంగా గుర్తిస్తాడు. సముద్రం కూడా తన బాల్య స్నేహితుణ్ణి గుర్తిస్తుంది. పరస్పర సంభాషణల ద్వారా ఇద్దరి గత జీవితాలు తెలుసుకుంటారు. సముద్రం ముఖ్యపాత్ర తత్వంతో తన భర్త తత్వాన్ని పోల్చదు కానీ ముఖ్యపాత్ర మాత్రం తన భార్య ప్రవర్తనని సముద్రం ప్రవర్తనతో పోల్చుకుంటాడు. జీవితంలో ఎన్నో మంచి మంచి సుఖాలు అనుభవించే అవకాశమున్నా వాటిని దురదృష్టవశాత్తు కోల్పోయినా, భర్తని కోల్పోయినా, భర్త బతికున్న రోజుల్లో అతని ద్వారా సుఖాన్ని, సంతానాన్ని పొందలేకపోయినా ఉన్న కొద్దిపాటి సంపాదనతోనే సముద్రం తృప్తిగా, మనశ్శాంతిగా, ఆత్మస్థైర్యంతో జీవిస్తుండడాన్ని ముఖ్యపాత్ర గ్రహిస్తాడు. సముద్రంతో పోలిస్తే తన భార్య ధోరణి ఎలా ఉంటుందంటే ముఖ్యపాత్ర భార్య ఎప్పుడూ సినిమాలు, పార్టీలంటూ తిరుగుతుంటుంది. ముఖ్యపాత్రకు 'గీతాంజలి' పుస్తకం ఇష్టమైతే ఆవిడకి జ్యుయెలరీ షాపు కేటలాగంటే ఇష్టంగా జీవిస్తుంటుంది. భార్యలో ఇలాంటి ధోరణితోపాటు తను చదువూ, సంపాదన, సంసారజీవనం మొదలైన అన్ని దశలలో జీవించిన యాంత్రిక విధానాన్ని అనుక్షణం గుర్తు చేసుకొంటూ తనకు తెలియకుండానే ఏదో కోల్పోయానని భాధపడుతుంటాడు. కానీ తన మనసులో చోటు చేసుకొన్న అసంతృప్తి నిర్మూలనా మార్గం గురించి మాత్రం ఆలోచించడం సరికదా ప్రయత్నం కూడా చేయడు. ముఖ్యపాత్రలిద్దరూ పరిణత వయస్కులైన తరువాత కలవడం వల్ల వాళ్ళ మనసుల్ని నిజాయితీగా, నిష్కల్మష రీతిలో ఒకరి యెదుట మరొకరు ఆవిష్కరించుకుంటారు. ఒకర్నొకరు పరస్పరం అర్థం చేసుకుంటారు.

ముఖ్యపాత్రల ప్రవర్తనలూ, మనస్తత్వాలే ఈ కథానిక ముఖ్య వస్తువులు. ముఖ్య పాత్ర బాల్యం నుంచి కూడా ఒక్కో పనికే అంకితమైన మనస్తత్వం కలిగినవాడు. చిన్నతనంలో చదువులో చాలా చురుగ్గా ఉంటాడు. పాఠశాలలో ఆటలాడాలన్నా, వేరే వాళ్ళతో మాట్లాడాలన్నా చాలా బెరుకు, భయంగా ఉంటాడు. అలవాటైన సహోధ్యాయి సముద్రంతో మాట్లాడటమే కాకుండా, చలం మొదలైన ప్రసిద్ధ రచయితల రచనల గురించి చర్చలు చేసేవాడు. సముద్రం చిన్నప్పటి నుంచి కూడా స్వేచ్ఛగా పెరిగింది. గమనించవలసిన అంశం తండ్రి ఎంతగా స్వేచ్ఛనిచ్చినా తన పరిధులు మించి ప్రవర్తించలేదని చెప్పవచ్చు. ముఖ్యపాత్రని ఎంతగానో ప్రేమించినా, అతని మనసు తెలియకుండా తన ప్రేమను వ్యక్తం చేయడం సబబు కాదనిపించిందేమో ముఖ్యపాత్ర పట్ల ప్రేమను మనసులోనే దాచుకుంది. సముద్రం ఎంత చనువుగా ప్రవర్తిస్తున్నా సరే ముఖ్యపాత్ర

Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

సిగ్గుపడేవాడు. పైగా సముద్రం తనతో సరదాగా మాట్లాడుతుంటే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోనని తెగ భయపడిపోయేవాడు. చివరికి తన ప్రేమను ఇద్దరి జీవితాలూ రెండు విధాలుగా మలుపులు తిప్పిన తరువాత తన ప్రేమల విషయం బయట పెట్టుకుంటారు. ఆలస్యం అమృతం విషమన్నట్లుగా పరిస్థితి తయారవుతుంది. జీవితంలో అనుకొన్నవి జరగకపోయినా లభించిన దాంతోనే తృప్తిపడడం అలవాటు చేసుకుంది సముద్రం. అందువల్ల ముఖ్యమైన సంసార జీవితం ఒడుదుడుకులుగా మారినా తృప్తిగానూ, సంతోషంగా ఉంటుంది. ముఖ్యపాత్ర మాత్రం ఎంతగా సంపాదిస్తున్నా, భార్యాబిడ్డలతో సంసార జీవితం గడుపుతున్నా తృప్తిలేని వ్యక్తిగా జీవిస్తుంటాడు. మాటల్లో మాటగా ముఖ్యపాత్రతో సముద్రం, విజయవాడలో సెటిలయ్యావా? అంటే సమాధానంగా సెటిలవ్వడమంటే సమస్యల్ని ఫేస్ చెయ్యడానికా, చీకుచింతా లేకుండా కాలం వెళ్ళదీయటానికా? ఓ భార్యాపిల్లలు, చక్కని ఉద్యోగం, నాలుగంకెల జీతం, డాబా యిల్లు, స్టేటస్, వాటికి తోడు బేంక్ బ్యాలన్స్ ఇవన్నీ నాకు ఉన్నాయి. ప్రమాదకరమైన సమస్యలు కూడా లేవు. ఆ లెక్కన సెటిలైనట్టే. అయినా నాకెందుకో తెలియని అశాంతి అని అంటాడు. అప్పుడు సముద్రం ముఖ్యపాత్ర పూర్వ, ప్రస్తుత పరిస్థితుల్ని బాగా ఆలోచించి అతనికిలా సలహానిస్తుంది. జీవితంలో ఏ వ్యక్తికైనా ప్రధానంతో తృప్తి ఉండాలి. తృప్తి అంటే ఎడ్జస్ట్‌మెంట్ అవ్వడం, మన దృష్టి వైఫల్యాన్ని పెంచుకోవడమే అడ్జస్ట్ అవ్వడం. స్వతంత్రంగా ఆలోచించాలి. సముద్రం దగ్గరకెళ్ళి సముద్రంలో స్నానం చెయ్యలేకపోయాం కదా అని రోజూ ఇంటి దగ్గర స్నానం మానేస్తామా! జీవితంలో ఒకదానిని పొందలేకపోవచ్చు కానీ అంతలో జీవితం వ్యర్థమైందని ఎలా అనుకుంటావు. మీ ఆవిడలాగా నువ్వు కూడా సినిమాలకు, పార్టీలకు వెళ్ళు, పార్టీకివెళ్ళు పిల్లలతో అమరావతికి వెళ్ళు, తీరిక చేసుకొని కవిత్వం రాయి. (బాల్యంలో అప్పుడప్పుడూ కవిత్వం రాసేవాడు ముఖ్యపాత్ర). కథలు చదువు, ఏవీ కుదరకపోతే టెలివిజన్ కొని కుటుంబంతో ఎంజాయ్ చెయ్. (ఈ కథ 1980లో రాయబడింది. అప్పుడు ఈవెన్ బ్లాక్ అండ్ వైట్ టి.వి. కూడా చాలా మంది సంపన్నులకే అందుబాటులో ఉండేది. సామాన్యులకు రేడియోనే అందుబాటులో ఉండేది.) ఇవి సున్నితమైన జీవన పద్ధతులు, పద్దతి మీంచి, సిద్ధాంతం మించి జీవితాన్ని నడపకూడదు. జీవితంలోంచి సిద్ధాంతాలు వస్తాయి. నువ్వు చెయ్యాల్సిందంతా నిండైన మనస్సుతో జీవితాన్ని అనుభవించు. అదీ నీకున్న పరిధిలో అని మనసుకు హత్తుకునేలా చెప్పిన మాటలు ముఖ్యపాత్రని ఆలోచింపజేస్తాయి. జీవితంలో తృప్తి దాని ద్వారా శాంతిని అనుభవించడానికి నిర్ణయించుకుంటాడు. వివాహం చేసుకొన్నా కూడా ముఖ్యపాత్ర తన రూపాన్ని మనసులోనే ఉంచుకోవడాన్ని గ్రహించి, ఆ రాత్రి సమయంలో సముద్రం ముఖ్యపాత్రతో 'నువ్వు ఇప్పటికీ నా ప్రేమవీ, ప్రాణానివి అంటూ కౌగిలించుకొని కళ్ళమీద ముద్దులు పెడుతుంది. ఆ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(2), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.40
www.ijmer.in

రాత్రి ముఖ్యపాత్ర మంచి కల (ముఖ్యపాత్ర నెమలి నెక్కి హిమాలయాల మీద విహరిస్తున్నట్లు, అమృతవర్షం కురిపిస్తున్నట్లు) కంటాడు. ఇలా ఓ శరణార్థిగా (సముద్రం ముంగిట్లో సాయం సమయంలో) అడుగుపెట్టిన ముఖ్యపాత్ర ఆ రాత్రి ఓ జీవిత సత్యాన్ని సంపాదించుకున్న భాగ్యవంతుడిగా బయటపడతాడు. కుటుంబ జీవనంలో ముఖ్యమైనదీ మరియూ సున్నితమైన అంశాన్ని ఇతివృత్తంగా స్వీకరించి మంచి కుటుంబ జీవన చిత్రణాత్మక కథ రాశారు వాద్రేవు చిన వీరభద్రుడుగారు. రచయిత ఈ కథ రాసే సమయానికి వయసు చిన్నదే అయినా చలం, గోపీచంద్, లియో టాల్‌స్టాయ్ రచనల్ని చదివి బాగా ఒంట బట్టించుకోవడం వల్ల కథలోని ముఖ్యపాత్రల మీద ఆ ప్రభావం కొంచెం పడినట్లు అర్ధమవుతుంది. చలం నాయికల్లా మరీ స్వేచ్ఛని కోరుకోకుండా స్వేచ్ఛని శృంగారపరంగా కాక, జీవన విధానంలో ఒక అంశంగా పాటించడం అనేది కథలోని ముఖ్యపాత్ర, సముద్రం పాత్రల పరంగా కనిపిస్తుందని చెప్పవచ్చు.